ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 17 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 29 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు



### నేను సీఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కేసీఆర్
### అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
### బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
### కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతఎమ్మెల్యేలదే
### నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
### జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రసంగంలో పసలేదని ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా బీఆర్ఎస్‌ను ప్రజలు ..మిగతా 2లో



తెలంగాణ విలన్ కాంగ్రెస్ అని

## ఎలా అంటారు

### తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా..!
### కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**నల్గొండ, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉ ంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చే వాళ్లమ న్నారు. మేం తల్చుకుంటే బీఆర్ ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. తెలంగా ణ ఇచ్చినప్పుడు కుటుంబ సమే తంగా వెళ్లి ..మిగతా 2లో

## ధరణి కష్టాలకు భూ భారతితో చెల్లు



### పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం
### భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**భద్రాచలం, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుం దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మిగతా 2లో



## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం

2



## భారత్ ప్రతీకార దాడి ఆసన్నం

### అత్యంత అప్రమత్తంగా ఉన్నాం: పాక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ కఠిన చర్యలు తీసుకుంది. దీనిపై దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతోంది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నడుమ పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకార దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగే అవకాశం ఉం దని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. “ఇప్పుడు అది (ప్రతీకార దాడి) జరగనున్న విషయం కాబట్టి.. మా బలగాలను ..మిగతా 2లో

కాశ్మీర్‌లో కొనసాగుతున్న

## ఉగ్రవాదుల వేట

### ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలను తరలిస్తున్న పాక్



**శ్రీనగర్ ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** ఓ వైపు పహల్గాం ఉగ్ర వాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ..మిగతా 2లో



పద్మభూషణ్ అవార్డు అందుకున్న

## బాలకృష్ణ

### రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ఉత్సవం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ..మిగతా 2లో

# బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు



**మొదటి పేజీ తరువాయి...**

నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతా భావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటు న్నారు. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని, తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా,ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరి గా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాం డ్లు వస్తున్నాయని, కానీ చట్టప్రకారమే నడుచుకుం టామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని, ఇకపై పథకాల గ్రౌండిరగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్ క్లోజింగ్ స్కీములు ఉండవని, ఏద్కెనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురు చూస్తున్నామని వెల్లడిరచారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

# తెలంగాణ విలన్ కాంగ్రెస్ అని ఎలా అంటారు

**మొదటి పేజీ తరువాయి...**

సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా, ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీ పడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిరడి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. దిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే, ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

**మొదటి పేజీ తరువాయి...**

ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహ్సీల్ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడిరది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో ఆహారం తీసుకొని వారు పారి పోయినట్లు సైనికాధికారి వెల్లడిరచారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

**మొదటి పేజీ తరువాయి...**



అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్ ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.



## రోడ్డు ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

**చంద్రగిరి ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం కోనాపురెడ్డిపల్లి వద్ద నాయుడుపేట జాతీయ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.ముందు వెళ్తున్న కంటైనర్ను లారీని వెనకనుంచి కారు అతివేగంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు సంఘటన స్థలం వద్ద మృతి చెందారు.మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు,ఇద్దరు మహిళలు,ఒక బాలుడు ఉన్నారు.మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలు ఆరా తీశారు.

### ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన చంద్రబాబు

తిరుపతి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని వారు ప్రాణాలు కోల్పోయారు.ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సిఎం ఆదేశించారు.క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.కార్యక్రమంలో డిఎస్పి బి.ప్రసాద్,సిఐ సుదర్శన ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు

**మెగా డీల్‌పై సంతకాలు చేసిన ఇరు దేశాలు**

**భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా**

**కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 28(నిఘా న్యూస్):** భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట. ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.

## భారత్ ప్రతీకార దాడి ఆసన్నం

**మొదటి పేజీ తరువాయి...**

అప్రమత్తం చేశాం. దాడుల జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం" అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారి తీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. భారత్ దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమ సైన్యం ప్రభుత్వానికి వివరించిందని తెలిపారు. ఈ విషయమై పాక్ అత్యంత అప్రమత్తంగా ఉందని, తమ ఉనికికి ప్రత్యక్ష ముప్పు ఉందని భావిస్తే అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పేర్కొన్నారు.

### పహల్గాం ఘటన.. తెలీకుండానే ఉగ్రదాడిని రికార్డ్ చేసిన టూరిస్ట్!

పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం.. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత , జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

**మొదటి పేజీ తరువాయి...**

ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు.

## తిరుమలలో చెప్పుల తిప్పలకు చెక్

**ర్యాక్ నంబర్ ఆధారంగా చెప్పులు భద్రం**

**టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి**

**తిరుమల, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళే భక్తులు ఎవరూ చెప్పులు ధరించరు. తిరు మాఢ వీధులలో కూడా భక్తులు చెప్పులు వేసుకుని నడవరు. శ్రీవారి ఆలయ పరిసరాలు, అన్నదానం ప్రాంతాలను భక్తులు అంత పవిత్రంగా భావిస్తారు. దీంతో తిరుమల వచ్చిన భక్తులకు చెప్పులు ఎక్కడ వదలాలి అన్నది పెద్ద టాస్క్ అని చెప్పాలి. అందుకోసం తిరుమలలోని పలు రద్దీ ప్రాంతాలలో టీటీడీ చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేసింది. రాంబగీచా, అన్నదానం, ఏటీసీ సర్కిల్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలలో చెప్పుల స్టాండ్?లు ఉన్నాయి. అయినా తిరుమలలో చాలా ప్రాంతాలలో చెప్పులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. చెప్పుల స్టాండ్లు చూస్తే అదో పద్మవ్యూహాన్ని తలపిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. అక్కడ చెప్పులు వదలడమేగాని తిరిగి వాటిని మనం కనుక్కోవడం అసాధ్యం. దీంతో.. ఈ చెప్పుల సమస్యపై టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి దృష్టి సారించారు. చెప్పుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఆలోచించారు. ప్రస్తుతం టీటీడీ ఉచిత లగేజి కౌంటర్‌లో ఉపయోగించే ఆర్ఎఫ్ఐడి సిస్టం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఏటీసీ సర్కిల్‌లో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. కౌంటర్ పనితీరును అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల చెప్పులు వదిలి వెళ్లేటప్పుడు వారి ఫోటోతోపాటు మొబైల్ నెంబర్ ఫీడ్ చేసి స్లిప్ ఇస్తారు. చెప్పులను ఆర్ఎఫ్ఐడి ఉన్న బ్యాగ్ లో వేసి ర్యాక్ నెంబర్ ఆధారంగా స్కాన్ చేసి భద్రపరుస్తారు. భక్తులు దర్శనం అయ్యాక తిరిగి వచ్చి స్లిప్ చూపిస్తే స్కాన్ చేసి కౌంటర్‌లో, ఏ వరుసలో ఏ ర్యాక్‌లో ఆనంబర్ గల చెప్పులు ఉన్నాయో ఈజీగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు సిబ్బంది.

# రాజేంద్రనగర్‌లో ముగిసిన వరి గోల్డెన్ జూబ్లీ వార్షిక గ్రూప్ మీటింగ్స్



సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం



డాక్టర్ ముత్తు రామన్ ను సన్మానిస్తున్న శాస్త్రవేత్తలు..



సంతోషంలో మహిళా శాస్త్రవేత్తలు

బుద్వేల్, ఏప్రిల్28(ప్రభాత ఉదయం) : భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) బాగస్వామ్యంతో రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్)లో మూడు రోజుల పాటు జరిగిన వరి పరిశోధకుల గోల్డెన్ జూబ్లీ మీటింగ్స్ సోమవారం ముగిసాయి. ఈ మూడు రోజుల పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన 350 మంది వరి పరిశోధకులు గత వర్షాకాలంలో చేసిన ప్రయోగాల గురించి వివరించి వచ్చే వర్షాకాలంలో వాటిని ఏ విదంగా అమలు చేయాలనే అంశాలపై చర్చించారు. ముగింపు సమావేశంలో ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కె ప్రధాన్ పాల్గొన్నారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షీ సుందరం మాట్లాడుతూ, భారత దేశంలో 1770 వరి రకాలు ఉన్నాయని, వాటిలో 162 రకాలు హైబ్రిడ్ రకాలన్నారు. వరి సాగు విస్తీర్ధాన్నీ ఐదు శాతం తగ్గించాలని, అదే సమయంలో పది శాతం వరి ఉత్పత్తులను పెంచే విదంగా పరిశోధనలు జరుగాలని ప్రధానంగా ఈ సదస్సులలో చర్చించడం జరిగిందన్నారు. హైబ్రీజ్ రైస్ ను విస్తరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిం వన్నారు. పంజాబ్ లో హైబ్రిడ్ రైస్ మిల్లింగ్ విషయంలో సమస్యలు వస్తున్న నేపథ్యంలో జాగ్రత లు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగిన వరి శాస్త్రవేత్తల సదస్సులో 20 రాష్ట్రాలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరైనారని డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తెలిపారు. ప్రతిభ కనబరిచిన వరి శాస్త్రవేత్తలను సన్మానించి మెమోంటోలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థకు విశేష సేవలందించి మరో రెండు నెలలలో ఉద్యోగ విరమణ పొందనున్న డాక్టర్ ముత్తు రామన్ తదితరులను ఘనంగా సన్మానించారు. మూడు రోజుల పాటు జరిగిన వరి పరిశోధనల గోల్డెన్ జూబ్లీ వార్షిక మీటింగ్స్ ను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్క శాస్త్రవేత్త, ఉద్యోగికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తెలిపారు. ముగింపు కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు డాకర్ మహేందర్ కుమార్. డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ సూర్యకళ, డాక్టర్ శైలజ, డాక్టర్ అంతుల్ వారీష్, డాక్టర్ హరిప్రసాద్, క్రిష్ణవేణి, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



రెండు కార్లు ఢీ

## పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పై రెండు కార్లు ఢీ

బుద్వేల్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) : మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు గల పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పై వెళుతున్న రెండు వాహనాలు పిల్లర్ నెంబర్ 257 వద్ద సోమవారం ఉదయం ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ సంఘటనతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు పై ప్రమాదానికి గురైన వాహనాలను తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. వివరాలలోకి వెళితే...... సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు మెహిదీపట్నం వైపు నుంచి ఇండికా కారు లో మహ్మద్ నియాజ్ ఆరాంఘర్ వైపు వెళుతున్నాడు. అతని కారు పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 257వద్ద ఆగిపోయింది. దీంతో నియాజ్ చెట్టుకొమ్మలు తెచ్చి కారు పాడయ్యిందని సూచనగా పెడదామని చూస్తుండగా వెనుకాల నుంచి వేగంగా వచ్చిన స్విఫ్ట్ డీజైర్ కారు నడుపుతున్న సయ్యద్ అమీనుద్దీన్ కు బ్యాలెన్స్ కాక ఇండికా కారును ఢీ కొన్నాడు. ఈ సం ఘటనలో రెండు కార్లు పాకిక్షంగా ధ్వంసమైనాయి. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

## తెల్లరేషన్ కార్డుల
# దరఖాస్తుల పరిశీలన



వి పుల్లయ్య

బుద్వేల్. ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) : సరూర్ నగర్ సహయ పౌర సరఫరాల శాఖ కార్యాలయం పరిధిలో నూతనంగా తెల్లరేషన్ కార్డుల కోసం 26వేల పై చెలుకు మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, సరూర్ నగర్ అసిస్టెంట్ సివిల్ సప్లై అఫీసర్ వి.పుల్లయ్య తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ లోని సరూర్ నగర్ అసిస్టెంట్ సివిల్ సప్లై కార్యాలయంలో ఏఎస్ఓ వి.పుల్లయ్య ను ను సంప్రదించగా ఆయన పలు విషయాలను తెలియజేశారు. ప్రతి దరఖాస్తు గురించి తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు కార్డులో పేర్ల మార్పులు.చేర్పులు, పేర్ల చేర్చికలు జరిగాయన్నారు. చాలా మంది మీ సేవా కార్యాలయాలలో తెల్లరేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో వివరాలను సరిగ్గా అప్లోడ్ చేయలేదన్నారు. ఆధార్ కార్డు, ప్రస్తుతం ఉంటున్న నివాసానికి సంబంధించిన కరెంటు బిల్లు, నల్లా బిల్లు ఉంటే తీసుకుని వచ్చి గతంలోనే దరఖాస్తు చేసుకున్న వారు కార్యాలయంలో అందజేయవచ్చున్నారు. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఇస్తున్నప్పటి నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల వద్ద క్యూ కట్టి మరి తీసుకుంటున్నారన్నారు. రేషన్ దుకాణాలలో అందజేస్తున్న బియ్యంలో ఫ్లోరిక్ యాసడ్, ఐరన్, విటమిన్ బి–12, ఎస్ఆర్ కిరణాలు, ఫొటిసైడ్ రైస్ లు ఉంటాయన్నారు. దీని ద్వారా ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఇతర వివరాలకు సహయ పౌరసరఫరాల శాఖ అధికారి, సరూర్నగర్ వి.పుల్లయ్య – 7396096138, రేషనింగ్ ఇన్స్పెక్టర్ మోయిన్, రాజేంద్రనగర్ 9989658472 నెంబర్ లలో సంప్రదించవచ్చున్నారు.



జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

## ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు తొలగించాలి

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం) ఆల్విన్ కాలనీ డివిజన్ లొ సర్వే నెంబర్ 57, 336 గల ప్రభుత్వ భూములు కబ్జా చెసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని అలాగే డివిజన్ లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డివిజన్ అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావ్ తో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రజావాణి లో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యాలు, ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి అన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లను కూలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండి పడ్డారు. ప్రవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. అలాగే అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు వేసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్ లొ ఉన్న ఎల్లమ్మబండ హిందు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి ప్రజలకు త్వరతగతిన అందుబాటులో తేవాలని అన్నారు. డివిజన్ లొ డ్రైనేజ్, మంచినీటి సమస్యలను కూడా పరిష్కరించాలని కమిషనర్ ని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ లో కొవ్వొత్తుల ప్రదర్శన

## రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో
# కొవ్వొత్తుల ర్యాలీ

బుద్వేల్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) : జమ్ము కాశ్మీర్ లోని పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల విద్యార్థులు సోమవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు . కేంద్ర ప్రభుత్వం తిరిగి బదులు ఇవ్వాలని కోరారు . మన దేశ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉన్నారని తెలియజేయడం కోసం రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల ఆవరణలో అసోసియేట్ డీన్ ప్రశాంత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి బోధన ,బోధనేతర,విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో కాశ్మీర్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల విద్యార్థులు

## పార్టీ పదవులకోసం ఆశపడుతున్న వారు క్రమ శిక్షణగా మెలగాలి



మాట్లాడుతున్న పాపయ్య గౌడ్..



తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం) : బీజేపీ ని సంస్థాగతంగా బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు పాపయ్య గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. సోమవారం మైలార్దేవుపల్లి డివిజన్ లో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో వారు ప్రసంగించారు. డివిజన్ పదవులకోసం పోటీ పడుతున్న వారు బాధ్యతతో పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుందన్నారు. అందరిని కలుపుకునిపోయి, అందరికి అందుబాటులో ఉండేవారు పార్టీ డివిజన్ బాధ్యతలు తీసుకుంటే మంచిదన్నారు. పార్టీ బాధ్యతలలో ఉన్న వారు క్రమ శిక్షణను తప్పవద్దన్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్ష పదవి కి పోటీ పడుతున్న వారి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జోగి రవి, ఎన్.మల్లారెడ్డి, పి.మల్లేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఆడికె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్.. ప్రొఫెసర్ ఖాసీం.. బెల్లయ్య నాయక్

## పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం

### వీసీ డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్

బుద్వేల్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాయలంలో త్వరలోనే ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ నోటిఫికేషన్లను భర్తీ చేసే చర్యలు చేపడతామని వర్శిటీ ఉప కులపతి డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ తెలిపారు. రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాలలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడకులను నిర్వహించారు. వారి సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్ మాట్లాడుతూ, మహనీయుల జీవితాల నుంచి పాఠాలు తీసుకుని నేటి యువతకు నైతిక మార్గదర్శకత్వం అం దించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. గౌరవ అతిథులుగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ, పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు మూడు తరాల కాలంలో చేసిన మహత్తర సేవలను వివరించారు. సమాజాన్ని చైతన్యపరచడంలో, విద్య ద్వారా సమానత్వాన్ని సాధించడంలో వారి పాత్ర చిరస్థాయిగా నిలిచిం దని పేర్కొన్నారు. వారి మార్గంలోనే యూనివర్శిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు నడిచి సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ, మహనీయులు చూపిన మార్గం కేవలం గతానికి పరిమితం కాదని నేటి రాజ్యాం గ ఆత్మలోను వారు జీవిస్తునే ఉన్నారన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం తరపున నిరంతర ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్.రాజన్న, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జే నర్సింహ్మ, విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది, అధికారులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఐ కస్టడీకి సీబీఐ అధికారులు

### సీబీఐ, ఈడీలో అవినీతిపై ఇదో ప్రత్యేక కేసు: హైకోర్టు

న్యూఢిల్లీ: రెండు కేసుల పరిష్కారానికి రూ.50 లక్షలు లంచం తీసుకున్నారని ఓ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు సీబీఐ అధికారులను అదే సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీ హైకోర్టు అసాధారణ తీర్పును వెలువరించింది. నేరస్థులను కటకటాల్లోకి పంపాల్సిన ప్రాథమిక బాధ్యత కలిగిన సీబీఐ ప్రతిష్ట ఈ ఆరోపణలతో దెబ్బతిందని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ ఏప్రిల్ 25న వెలువరించిన తన ఉత్తర్వులలో వ్యాఖ్యానించారు. సీబీఐ, ఈడీ, తదితర ప్రభుత్వ విభాగాలలో పెచ్చరిల్లిన అవినీతికి సంబంధించి ఇది అత్యంత ప్రత్యేక కేసుగా న్యాయమూర్తి అభివర్ణించారు. ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడడానికి సంబంధించి ఇది ప్రత్యేకమైన కేసేమీ కాదని, కాని దర్యాప్తులను నీరుగార్చడానికి లేదా ప్రభావితం చేయడానికి వివిధ శాఖల అధికారుల మధ్య భారీ కుట్ర జరుగుతున్నట్లు ఈ కేసును బట్టి తెలుస్తోందని న్యాయమూర్తి అన్నారు.

# అనుమానస్పద స్థితిలో ఓ మేస్త్రీ మృతి



ఎస్ వెంకటేశ్వర్ రావు మృత దేహం

బుద్వేల్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం): అత్తాపూర్ హుడా కాలనీ లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద ఎస్.వెంకటేశ్వర్రావు(55) అనే మేస్త్రీ అనుమానస్పద స్థితిలో మరణించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... ప్రకాశం జిల్లా కు చెందిన ఎస్.వెంకటేశ్వర్ రావు బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి అత్తాపూర్ హుడా కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద మేస్త్రీగా పనిచేస్తున్నాడు. మిగత వారితో కలసి ఆయన అక్కడే నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి అందరు నిద్రపోయారు. సోమవారం ఉదయం లేచి చూసే సరికి వెం కటేశ్వర్ రావు మరణించి కనిపించాడు. దీంతో అక్కడ పనిచేస్తున్న మిగతా వారు వెంకటేశ్వర్ రావు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంకటేశ్వర్ రావు సోదరుడు శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్గం నిమిత్తం ఉస్మానియ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు లో ఉంది.




## మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంది

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పొలు

చెన్నూర్, ఏప్రిల్ 28. (ప్రభాత ఉదయం) : నాటి మేడే నేటి పోరాటాలకు, ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పొలు అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తాపీ మేస్త్రీల సంఘ భవనంలో ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి 139వ మేడే గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాడు తుపాకీ తూటాలకు సైతం లెక్కచేయకుండా కార్మిక హక్కులను సాధించి తీసుకువచ్చిన అమరవీరుల త్యాగాలను మరువలేనివని, కానీ నేడు మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, 44 కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తుందని, కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల ఐక్యతను చాటి, వారి కుట్రలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు. మే 1న కార్మికుల హక్కులను అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మేడేని విజయవంతం చేయాలని పొలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, పట్టణ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు బడికెల మధునయ్య, సూత్రం నారాయణ, వెదర్ల శంకరయ్య, దుర్గం శంకర్, సిరిగొండ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన కేటీఆర్

### బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్బంగా తనకు ఇచ్చిన పనిని పూర్తి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్,ఏప్రిల్28(ప్రభాత ఉదయం): వరంగల్ లోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన హుస్నాబాద్,ఇతర కార్యక్రమాల ఏర్పాటులో చేయాల్సిన కొన్ని పనులను చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పిన పనిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దగ్గరుండి పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే మరిన్ని కార్యక్రమాల ఏర్పాటులో చురుకుగా




పాల్గొనలని అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిర్వధించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నూతన రాష్ట్ర చిప్ సెక్రెటరీ రామకృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామకృష్ణరావు కి అభినందనలు తెలియజేశారు.



ప్రజావాణిలో ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

## ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలను తత్పరమే పరిష్కరిస్తాం

### అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) ప్రజావాణిలో ప్రజలనుంచి స్వీకరించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు పనిచేస్తున్నారని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (51) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ %-% 16, ఇతర శాఖలకు %-% 21, మొత్తం 51 దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు భూభారతి చట్టంతో పరిష్కారం



భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి


### లిరైతులకు సమస్యలు పరిష్కరించడం కోసం భూభారత్ చట్టం :ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) రైతుల భూ సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ప్రవేశ పెట్టిందని ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ లోని తార కన్వెన్షన్ నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రైతులు ప్రజలకు చదివి వినిపించారు. సదస్సులో పాల్గొన్న శాసన సభ్యులు మాట్లాడుతూ... భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తామని, భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని, సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. రైతాంగానికి భరోసా నిస్తూ, భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని, భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని దానికి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు, ఇతర నిపుణులతో చర్చించి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కులను కాపాడేలా, కష్టాలను తీర్చేలా ప్రభుత్వం భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో పైలెట్ ప్రాతిపదికన భూ భారతి చట్టాన్ని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పిదాలు చోటు చేసుకున్నాయని, తమకు సరైన న్యాయం జరగలేదని భావిస్తే, సంబంధిత రైతులు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారని, ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోపు ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ కూడా తగు న్యాయం జరగలేదని భావిస్తే 30 రోజుల్లోపు కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు రెవెన్యూ కోర్టులను ప్రభుత్వం ఈ నూతన చట్టం కింద పునరుద్ధరిస్తూ, వాటి ద్వారా నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యల పరిష్కారానికి గడువును నిర్దేశించిందని సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో రెవెన్యూ కోర్టులు వెలువరించే ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చని, సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు సైతం కల్పించారని తెలిపారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు. జిల్లా స్థాయిలో నియమించబడే న్యాయ సహాయ బృందం అప్పీలు చేసుకున్న పేద, చిన్న, సన్నకారు రైతులకు న్యాయ సలహాలు అందిస్తారని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని, ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లో నెదర్లాండ్ ఎక్స్ మినిస్టర్ జాన్ పోర్ట్, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత్ రెడ్డి, తహసీల్దార్లు, రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల వైద్యానికి వరం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ ప్రాంతానికి చెందిన తుక్కి శెట్టి.యోగేశ్వర్ కు రూ. 60 వేలు, బాలానగర్ ప్రాంతానికి చెందిన వెంకటాద్రి రాజేశ్వరి కు 32 వేలు, అల్లాపూర్ కి చెందిన అబేదబిరూ. 60వేలు, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ చెందిన కుక్కల బుజ్జమ్మ రూ. 31 వేల మంజూరైన చెక్కులను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ రూ.1,83,500/- రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల



వైద్యం కోసం ఎల్ఓసి అందజేస్తున్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులుపై జరిగిన ఉగ్రదాడికి నిరసన

### జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం) జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జనసేన నాయకుడు మెండ వెంకట్ (దొరబాబు), పోతురాజు వెంకట సుభాష్, సలాది శంకర్, అంజి, సోడా సుబ్బు ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లోని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ నుండి రోడ్ నెంబర్ 1 కెపిహెచ్బి మెట్రో రైల్వే స్టేషన్ వరకు క్యాండిల్ ర్యాలీ తో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి, ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా అను నినాదాలతో చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయులను అందులో హిందువులను వెతికి మరి 28 మందిపై దాడి చేసి చంపడం మహాగోరమని, ఉగ్రవాదులను వెంటనే హతమార్చాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అంతం చేయాలని, ఉగ్రవాదాన్ని అంతం మొందించే చర్యపై భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీపై ఎంతో నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్ తో సమావేశమైన శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా చేస్తా

### గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 28 (ప్రభాత ఉదయం) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు అద్దం పట్టేలా ప్రతినిత్యం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉదయం నుండి కార్యాలయంలో వారి సమస్యలు,అవసరాలను తెలుసుకొని, తక్షణమే వాటిని నివృత్తి చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా సమస్యలను జోనల్ కార్యాలయంలో "ప్రజావాణి"కార్యక్రమంలో సంబధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తానని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608